క్లుప్తంగా

రెండుకిలోల గంజాయి పట్టివేత

శాయంపేట : నిషేధిత గంజాయిని ఆరుగురు వ్యక్తులు పంచుకుంటుండగా పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి 2.045 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పత్తిపాక గ్రామ శివారులో గల పెద్దగుట్ట వద్ద ఆరుగురు వ్యక్తులు 2.045 కిలోల గంజాయిని పంపకాలు చేసుకుంటున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. దీంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పట్టుకున్నట్టు తెలిపారు. రెవెన్యూ సిబ్బంది సమక్షంలో స్వాధీనం చేసుకుని క్లూస్ టీంతో పరిశీలించినట్లు తెలిపారు. గోరికొత్తపల్లి మండలానికి చెందిన పల్లెబోయిన రాకేష్, వైనాల తిరుపతి, పరకాలకు చెందిన జన్ను సాయికృష్ణ, రౌతు అన్వేష్‌కుమార్, అల్లే రాజేష్, శాయంపేట మండలం సూర్యనారాయనతండకు చెందిన జర్పుల సురేష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రమోద్‌కుమార్ తెలిపారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి

శాయంపేట : బీఆర్‌ఎస్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని మాజీ ఎంపీపీ తిరుపతి రెడ్డి అన్నారు. వసంతాపూర్, గంగిరేణిగూడెం, సూర్యానాయక్‌తండ గ్రామాలను సోమవారం ఆయన ఆ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేయాలన్నారు. నాయకులు ప్రసాద్, లక్ష్మారెడ్డి, నందం ,రాజు, శివ, గంటా శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, కరణ్‌బాబు, మోహన్, వెంకన్న, ప్రభాకర్, శంకర్, పాపారావు, రవీందర్‌రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమిటీకి ఎంపికైన మండల నాయకులు



ధర్మసాగర్ : పీఆర్టీయూ (టీఎస్) హనుమకొండ జిల్లా కమిటీలో మండలానికి చెందిన ఆ సంఘం నాయకులకు అవకాశం లభించింది. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా సమ్మిరెడ్డి, ఎస్వీఆర్ఎస్ శర్మ, ఉపాధ్యక్షులుగా అంజయ్య, కుమారస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, సంపత్, కార్యదర్శులుగా శ్యామ్ సుందర్, చంద్రకళ, కమల, సునీత, సువర్ణకు జిల్లా కమిటీలో చోటు దక్కింది. ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, అజ్మీర జాన్‌సింగ్ మాట్లాడుతూ.. మండల ఉపాధ్యాయులకు జిల్లా కమిటీలో ప్రాధాన్యత కల్పించిన జిల్లా అధ్యక్షుడు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరికి కతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

దామెర : బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పుట్ట భిక్షపతి తల్లి మరియమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసులుకున్న ఆయన సోమవారం మరియమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట రాష్ట్ర కార్యదర్శి మురళి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుకుమార్, స్వరాజ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, శ్రీనాథ్, అనిల్ ఉన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

దామెర : చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఎస్సై కొంక అశోక్ తెలిపిన కథనం ప్రకారం.. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం లక్ష్మీపురానికి చెందిన జనగాం రమేశ్ కూలీ పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా ఇటీవల ఆయన మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. కుటుంబ సభ్యులు దామెర మండలంలోని ఒగ్లాపూర్ సమీపంలో గల సైలానిబాబా దర్గా వద్దకు ఈనెల 26 వ తేదీన తీకొచ్చారు. అదే రోజు అర్ధరాత్రి షెడ్డుకు ఉరి వేసుకున్నాడు. గమనించిన బంధువులు, సమీప వ్యక్తులు అతన్ని వరంగల్ ఎంజీఎంకు తరలించారు. కాగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మృతుని భార్య కౌసల్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రతీ ఉద్యోగికి విరమణ సహజం



దామెర : ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ల్యాదెళ్ల గ్రామపంచాయతీ కార్యదర్శి బట్టు అన్నపూర్ణ ఉద్యోగ విరమణ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సోమవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అన్నపూర్ణ –ఉపేందర్ దంపతులను కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ.. ల్యాదెళ్ల గ్రామ అభివృద్ధికి అన్నపూర్ణ చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఎంపీఓ రంగాచారి, ఏపీఓ శారద, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, ల్యాదెళ్ల గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశువైద్యశాలలు



మండల కేంద్రంలో ప్రహరీ లేని పశువైద్యశాల



శిథిలావస్థలో పెద్దాపూర్ పశువైద్యశాల భవనం

- ప్రహరీలేక తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

ఆత్మకూరు : మండలంలోని పశువైద్యశాలలకు మరమ్మతులు చేయకపోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రభుత్వం భవనాల మరమ్మతుకు నిధులు మంజూరు చేసి అదనపు సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు. మండల కేంద్రంలోని పశువైద్యశాల భవనానికి ప్రహరీ లేకపోవడంతో సిబ్బంది, రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు పశువైద్యంపై చిన్న చూపు చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలో దశాబ్దాల క్రితం నిర్మించిన భవనానికి ప్రహరీ లేకపోవడంతో రాత్రివేళ రక్షణ కరువైందని, పెద్దాపూర్ పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు కూలుతుందోనని సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. గ్రామీణ ప్రాంతాలు కావడంతో పశువైద్యశాలలకు వచ్చేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈవిషయంపై దష్టి సారించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే మండల కేంద్రంలోని పశువైద్యశాల భవనంతో పాటు పెద్దాపూర్, పెంచికలపేట భవనాలు ఇరుకుగా ఉండడంతో అసౌకర్యం కలుగుతుందని, ఇప్పటికైనా విశాలమైన భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

బతుకమ్మ, దసరాకు ఏర్పాట్లు చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ లక్ష్మీప్రసన్న

వేలేరు : రాబోయే బతుకమ్మ, దసరా వేడుకలకు అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు చేయాలని ఎంపీడీఓ లక్ష్మీ ప్రసన్న పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో దసరా ఉత్సవాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. మహిళలు బతుకమ్మ ఆడుకునే స్థలంలో లైటింగ్, పారిశుద్ధ్యం, దసరా ఉత్సవాల ఏర్పాట్లను సకాలంలో పూర్తిచేయాలని అన్నారు. తహసీల్దార్ హెచ్.కోమి, ఎస్సై సురేష్, వైద్యాధికారి రాజశేఖర్, ఎంపీఓ విమల తదితరులు పాల్గొన్నారు.

ప్రదోష వేళ నందీశ్వర అభిషేకం



ఐనవోలు : ప్రఖ్యాత ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో రెండోసారి బహుళ త్రయోదశిని పురస్కరించుకుని ప్రదోష వేళ నందీశ్వర అభిషేకాన్ని సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఉదయం గర్భాలయంలో రుద్రుడికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంకాలం సూర్యాస్తమయం తర్వాత ప్రదోష కాలంలో శ్రీమల్లికార్జునస్వామి గర్భాలయానికి ఎదురుగా ఉన్న నందీశ్వరుడికి అభిషేకం పంచామృతాలు, సుంగద ద్రవ్యాలు, పండ్ల రసాలతో అభిషేకించారు. పండ్ల ఫలాలతో నైవేద్యం సమర్పించారు. నక్షత్ర హారతి సమర్పణ కార్యక్రమం కనులపండువగా జరిపించారు. అర్జితసేవా టికెట్ భక్తులకు తీర్థప్రసాదాలు, స్వామి వారి శేష వస్త్రాలు అందించారు. అర్చకుడు పాతర్లపాటి రవీందర్ ఆశీర్వాచనాలు అందించారు. ఈఓ నాగేశ్వర్‌రావు, మధుకర్‌శర్మ, పండితుడు విక్రాంత్ వినాయక్ జోషి, మధు, నరేష్, భాను, సీనియర్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సంస్కృతీసంప్రదాయాలను గౌరవించాలి



బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న విద్యార్థులు

దామెర : తెలంగాణ సంస్కృతి సంప్రదాయలను గౌరవించాలని ఏకశిలా పాఠశాల కరస్పాండెంట్ బేతి కొండల్‌రెడ్డి అన్నారు. స్థానిక ఏకశిల పాఠశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. అనంతరం రావణాసుర వధ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింభించే బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రంగురంగుల పూలతో మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మను పేర్చి పండుగ నేపథ్యాన్ని, గొప్పదనాన్ని పాటల రూపంలో తెలుపుతారని అన్నారు. బతుకమ్మ, దసరా, పండుగలను ప్రతిఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా ఐనవోలు మండలంలోని పున్నేలు ఏకశిల పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మణికుమార్, స్టాఫ్ ఇన్‌చార్జ్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ఐ అథ్లెటిక్స్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

శాయంపేట : జిల్లాస్థాయి అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు, కాంస్య పథకాలు సాధించారు. అండర్ 18 విభాగంలో ఎస్.కృష్ణవేణి, 1500 మీటర్ల పరుగుపందెంలో, షాట్‌పుట్‌లో మొదటిస్థానంలో నిలిచి బంగారు పథకాలు సాధించింది. లాంగ్‌జంప్‌లో రెండో స్థానంలో నిలిచి రజక పథకం సాధించింది. అండర్–20 విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో కె.పవిత్ర కాంస్య పథకం సాధించింది. వీరిని జోనల్ అధికారి అరుణకుమారి, గురకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి.రజిని, వైస్ ప్రిన్సిపాల్ టి.సుమలత, ఉపాధ్యాయులు అభినందించారు.

కార్మికులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి



నడికూడ : జీపీ సిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



దామెర : వైద్యశిబిరానికి హాజరైన పారిశుద్ధ్య కార్మికులు

దామెర : పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని మండల వైద్యాధికారి మంజుల అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వివిధ గ్రామాల పారిశుద్ధ్య కార్మికులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త, మూత్ర నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామన్నారు. పారిశుద్ధ్య పనులు చేపపట్టే క్రమంలో వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్లను సంప్రదించాలని సూచించారు. పీహెచ్ఎన్ లీల, సూపర్‌వైజర్లు పిట్టల శ్రీకాంత్, భాగ్యలక్ష్మి, హెల్త్‌అసిస్టెంట్ సురేందర్, కృష్ణ, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

నడికూడలో..

నడికూడ : ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా 14 గ్రామాల పంచాయతీ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. సిబ్బంది పనులు చేసేక్రమంలో రక్షణ చర్యలు పాటించాలని అన్నారు. ఎంపీఓ చేతన్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన



పరకాల : జాతీయస్థాయి కరాటే పోటీల్లో పట్టణానికి చెందిన కరాటే క్రియేటివ్, కరాటేదూకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పలు విభాగాల్లో బంగారు పతకాలు సాధించిన మాన్యశ్రీ, ఆదిత్య, షణ్ముక, జాశ్వికతో పాటు కోచ్ మాడ సంపత్‌కుమార్‌ను ఎమ్మెల్యేరేవూరి ప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు సోదా రామకృష్ణ తదితరులు అభినందించారు. జాతీయస్థాయిలో రాణించి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

సంక్షిప్తంగా

పార్ట్‌టైం సిబ్బందికి వేతనాలు చెల్లించాలి

శాయంపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న తమకు వేతనాలు చెల్లించాలని పార్ట్‌టైం సిబ్బంది సోమవారం భోజన విరామ సమయంలో పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొన్ని నెలలుగా వేతనాలు చెల్లించకపోడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీలత, రాజు, లక్ష్మి, మౌనిక, మాత, గీత, సుమలత పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరాఫరాకు అంతరాయం

వేలేరు : మండలంలోని పీచర సబ్‌స్టేషన్ పరిధిలో అత్యవసర మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మంగళవారం విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని ఏఈ కుమారస్వామి తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు త్రీపేజ్ సరాఫరాను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

విద్యాసాగర్‌కు జాతీయ సేవారత్న అవార్డు



ఆత్మకూరు : మండల కేంద్రంలోని పోస్టాఫీస్‌లో పోస్ట్‌మ్యాన్‌గా పనిచేస్తున్న వీర్ల విద్యాసాగర్‌కు స్ఫూర్తి సేవా సర్వీస్ సొసైటీ జాతీయ సేవారత్న అవార్డును సోమవారం అందించింది. హైదరాబాద్‌లో అవార్డు అందుకున్న విద్యాసాగర్ మాట్లాడుతూ.. తనకు అవార్డు అందజేసిన రమేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే జన్మదినం

ఎల్కతుర్తి : మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలంతో పాటు ముల్కనూరులోని బస్టాండ్ సమీపంలో సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ వంగ రవీందర్ కేక్ కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. మండల అధ్యక్షుడు మహేందర్, సురేందర్, మాజీ ఎంపీపీ అనిత, నాయకులు రాజు, స్వామి, నగేష్, శేషగిరి, మహేందర్, వినయ్, మహిపాల్‌రెడ్డి, చిట్టిగౌడ్ పాల్గొన్నారు.

అభినందన

శాయంపేట : పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మారెపల్లి రవీందర్ సోమవారం స్థానిక తహసీల్దార్ కల్వల సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆయనను అభినందించారు. మాజీ ఎంపీటీసీ వినుకొండ శంకరాచారి, నాయకులు కట్టయ్య, రంగుబాబు ఉన్నారు.

ధర్నాలో పాల్గొన్న నాయకులు

ఆత్మకూరు : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అన్‌మెన్డ్ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో ఆత్మకూరు మండలానికి చెందిన అన్‌మెన్డ్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బూర వరుణ్‌గౌడ్ పాల్గొన్నారు. అన్‌మెన్డ్ కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు అరుణ్‌కుమార్, రాజు, వెంకటేశ్, పూర్ణాచారి, పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి



పోషకాహార ప్రదర్శన చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



దామెర : కోగిల్వాయిలో సీమంతాలు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్ రాణి

ఆత్మకూరు : మండలంలోని గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాజియా అన్నారు. మండలంలోని చౌళ్లపల్లిలో పోషణమాసం నిర్వహించారు. గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి వహించాలని అన్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీలు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రమేశ్, అంగన్‌వాడీ టీచర్లు సుమలత, జమున, హైమావతి, కల్పన, రాజకుమారి, శ్రీలత, రజిత, అనిత పాల్గొన్నారు.

దామెరలో..

దామెర : తల్లీబిడ్డల సంపూర్ణ ఆర్యోగమే ఐసీడీఎస్ లక్ష్యమని సూపర్‌వైజర్ జంగం రాణి అన్నారు. జాతీయ పోషణమాసాన్ని పురస్కరించుకొని కోగిల్వాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు రక్తహీనత నివారణ కోసం మునిగాకు, గోంగూర, బచ్చలికూర తీసుకోవడంతోపాటు పల్లీపట్టీలు, బెల్లంతో తయారుచేసిన పిండివంటలు అధికంగా తీసుకోవాలన్నారు. పిల్లలు వయస్సుకు తగిన బరువు, ఎత్తు పెరిగే విధంగా పోషకపదార్థాలు అధికంగా ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న బాలమృతంతో పాటు పాలు, కోడిగుడ్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సామూహిక సీమంతాలు, వెల్‌బేబీ షో నిర్వహించి బహుమతులు అందించారు. హెల్త్ సూపర్‌వైజర్ అశోక్‌బాబు, ఏఎన్ఎంలు సౌందర్య, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, ఫాతిమా, వాణి, సులోచన, శోభ, వనజ, రజిత, పుష్పలీల, సంధ్య, రమ, గౌరి, రేణుక, ఉదయ, తల్లులు, పిల్లలు, పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాల ప్రదానం



ఆత్మకూరు : నగదు పురస్కారాలు అందజేస్తున్న పూర్వవిద్యార్థులు



శాయంపేట : అశోక్‌కు ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

ఆత్మకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో గతేడాది పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 1993 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థులు సోమవారం నగదు పురస్కారాలను అందించారు. విద్యార్థులు శబాజ్, మనోజ్, సాయితేజ, లాస్య, భవానికి రూ.2 వేల చొప్పున మొత్తం రూ.10 వేల నగదు పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లక్ష్మీరాజు, శ్రీనివాస్, మనోహర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు. పాఠశాల హెచ్ఎం నిర్మలకుమారి, ఉపాధ్యాయులు వేమారెడ్డి, సమత, శ్రీదేవి, సోమయ్య, రజితదేవి, వసంత, సుజాత, శంకర్, జోసెఫిన్, ప్రసూన పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన వైనాల అశోక్ తండ్రి పోశాలు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. అశోక్‌తో పాటు పెద్దకోడెపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005–06లో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.30వేల నగదు అందించారు. పూర్వవిద్యార్థులు శ్రావణ్‌కుమార్, రాజేశ్, సుమన్, తిరుపతి, వెంకటేశ్, మహేష్, సురేష్, రాఘవేంద్రచారి, కరుణాకర్, నరేశ్, రఘుపతి, దేవేందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తాం



మాట్లాడుతున్న వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి

కమలాపూర్ : రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ ఎర్రం ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 64వ వార్షిక, 83వ సర్వసభ్య మహాజన సభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సంఘ అర్ధవార్షిక నివేదికను కార్యదర్శి ఎండీ.చోటేమియా చదివి వినిపించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. గత సీజన్‌లో మండల వ్యాప్తంగా 16 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఫర్టిలైజర్ దుకాణాలు ఏర్పాటు చేయాలని సంఘ సభ్యులు కోరగా అధికారులతో మాట్లాడుతామన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు తక్కళ్లపల్లి సత్యనారాయణరావు, రమేశ్‌బాబు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, కుమారస్వామి, సురేందర్, ఎడ్వర్డ్, యాదగిరి, సంఘ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డును తలపిస్తున్న అమరధామం



అమరధామం వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం

పరకాల : అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్మించిన అమరధామం డంపింగ్‌యార్డును తలపిస్తోంది. స్థానికులు, వ్యాపారులు అమరధామం పక్కనే నిత్యం చెతాచెదారం పడేస్తుండడంతో కంపు కొడుతుంది. మున్సిపల్ సానిటేషన్ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెత్తాచెదారంతో అమరధామం ప్రాంగణమంతా దుర్గంధం వెదజల్లుతుంది. పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా విధించి చర్యలు తీసుకుంటామని చెబుతున్న సానిటేషన్ అధికారులు ఏలాంటి చర్యలు చేపట్టకపోవడంతో స్థానికంగా పలు విమర్శలకు దారితీస్తుంది.

భూ ఆక్రమణదారులపై చర్య తీసుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

కమలాపూర్ : స్థానిక గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర్లపల్లిలో సమ్మక్క–సారలమ్మ జాతర నిర్వహించే స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని జాతర కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ సురేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జాతర కమిటీ చైర్మన్ అశోక్ మాట్లాడుతూ.. సమ్మక్క గుట్ట వద్ద సుమారు 80 ఎకరాల సీలింగ్ భూమి ఉందని, దానిని భూ యజమానులు జాతర నిర్వహణ కోసం దానం చేసినట్లు తెలిపారు. ఆ భూమిలో ఉపాధి హామీ పథకం ద్వారా చెట్లు నాటినట్లు తెలిపారు. కానీ కొందరు అక్రమార్కులు కొన్ని ఎకరాల భూమిని ఆక్రమించుకుని అందులో నాటిన చెట్లను తొలగించి చదును చేసి మామిడి మొక్కలు నాటారని, ఆ భూమిలోని మట్టిని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయమై స్థానిక ఎంపీడీఓకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకుని నాటిన మామిడి మొక్కలు తొలగించాలని కోరారు. అధికారులు జాతర భూమిని కాపాడాలని తహసీల్దార్‌ను కోరారు. చంద్రశేఖర్, ప్రసాద్, రాజన్నతో పాటు కమిటీ సభ్యులు ఉన్నారు.

భవిష్యత్‌కు ఇంటర్‌విద్య కీలకం

- జీఎస్టీ రాష్ట్ర జాయింట్ కమిషనర్ శ్రీలీల



మాట్లాడుతున్న జాయింట్ కమిషనర్ శ్రీలీల

ధర్మసాగర్ : భవిష్యత్‌కు ఇంటర్‌విద్య ఎంతో కీలకమని, విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలని జీఎస్టీ రాష్ట్ర జాయింట్ కమిషనర్ ఎడ్ల శ్రీలీల సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన ఫ్రెషర్స్ డేలో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, ఈ విషయాన్ని తెలుసుకొని క్రమశిక్షణ, బాధ్యతతో మసులుకోవాలని కోరారు. ఇంటి పనులు చేయడం, ఆటలు ఆటడం, ప్రశ్న, అధ్యయనం, రాయడంతో మెదడు వికసిస్తుందన్నారు. అనంతరం బతుకమ్మ పండుగ సందర్భంగా రూ.50వేల విలువ గల దుస్తులను బాలికలకు ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్, అధ్యాపకులు ఆజాం, బాబూరావు, వెంకట్, ప్రభాకర్, గోపాలకృష్ణ, గణేశ్, మంజుల, సదానందం, లావణ్య, ముత్తయ్య, రాజేందర్, చంద్రశేఖర్, రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.